క్లుప్తంగా

108లో సుఖప్రసవం



తొండపి(ముప్పాళ్ళ): మండలంలోని తొండపి గ్రామానికి చెందిన మహిళ 108 వాహనంలో పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. గ్రామానికి చెందిన డి.రమాదేవి రెండవ కాన్పులో భాగంగా నొప్పులు రావడంతో 108 వాహనానికి సమాచారం అందించారు. ఆ మేరకు వాహనం గ్రామానికి చేరి కాన్పు నిమిత్తం సత్తెనపల్లి కి బయలుదేరగా మార్గ మధ్యలోనే నొప్పులు పెరగడంతో వాహనంలోని కాన్పు చేశారు. ఈఎమ్‌టీ కే.మోహన్, పైలట్ జి.అనిల్‌రాజు లు వైద్య సేవలందించి సురక్షితంగా కాన్పు చేశారు. అనంతరం మెరుగైన వైద్య సేవల నిమిత్తం సత్తెనపల్లి ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు. సురక్షితంగా బాబు పుట్టడంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

మెగా వైద్యశిబిరం



పెదకూరపాడు: మాగులూరి పౌండేషన్ ఆధ్వర్యంలో పెదకూరపాడులోని కాకతీయ డిగ్రీ కళాశాలలో శనివారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ పెద్దలు రమేష్, గోపాలరావు, బాబురావు షేక్ ముంతాజ్, నిర్వాహకులు హరిబాబు, కృష్ణారావు, కిరణ్ కుమార్‌లు ప్రారంభించారు. ఈ శిబిరంలో 12 రకాల రోగాలకు వైద్యులు సేవలు అందించారు. 400 మంది రోగులు వివిధ గ్రామాల నుంచి వైద్యశిబిరంలో పాల్గొని వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాగులూరి కృష్ణారావు మాట్లాడుతూ మాగులూరి భాను ప్రకాష్ ఆధ్వర్యంలో పెదకూరపాడు, సత్తెనపల్లి నియోజకవర్గాల్లో 275 సేవ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కాటూరు మెడికల్ కాలేజ్ సహకారంతో ఈ శిబిరం నిర్వహించామన్నారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

పదో తరగతి పరీక్షలకు 24 మంది గైర్హాజరు

క్రోసూరు: మండలంలోని పదో తరగతి పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. పరీక్షలకు 24 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈఓ ఏసురత్నం తెలియచేశారు. ఐదు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు తనిఖీ చేసేందుకు ఇద్దరు ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు విడివిడిగా హాజరైనట్లు తెలిపారు. మాచర్ల ఎంఈఓ, రామయ్య, రొంపిచర్ల ఎంఈఓ బాబుల్‌రెడ్డి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసినట్లు చెప్పారు.

ఫ్యామిలీ ఫిజిషియన్ వైద్య సేవలు



సత్తెనపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ ఫిజిషియన్ ఉచిత వైద్య సేవలు సత్తెనపల్లి మండలం ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దీపాల దిన్నెపాలెంలో శనివారం నిర్వహించారు. మొత్తం 117 మందికి వైద్య శిబిరంలో సేవలు అందించారు. డాక్టర్ అనూష మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఇంటికి వైద్యం అందేలా ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. గర్భిణులు, బాలింతలకు, వృద్ధులకు, చిన్నారులకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. అనంతరం దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారి ఇళ్లకు వెళ్లి వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఏ పీ.లక్ష్మీకుమారి, ఆషా వి.సునీత, హెల్త్ అసిస్టెంట్ జె.బాబు, డీఈఓ సుధాకర్, తదితరులు ఉన్నారు.

క్రికెట్ ప్రీమియర్ పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న ఎస్ఐ పట్టాభిరామయ్య

ముప్పాళ్ళ: రంజాన్ ఈద్ సందర్భంగా ఎమ్.సీ.సీ ముస్లిం యూత్ ఆధ్వర్యంలో ముప్పాళ్ళ క్రికెట్ ప్రీమియర్ లీగ్–15 పోటీలను ఎస్సై ఎమ్.పట్టాభిరామయ్య శనివారం ప్రారంభించారు. పోటీలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలని క్రీడాకారులకు సూచించారు. ఈ సందర్భంగా క్రీడా దుస్తులను అందించారు. కార్యక్రమంలో కొప్పరం జిలాని, షేక్‌సుబాని, పఠాన్‌రఫీ, సయ్యద్‌అన్వర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రంలోకి జగనన్న సైన్యం

- జగనన్నే మా భవిష్యత్ ప్రజల నినాదం
- ప్రజాభిప్రాయ సేకరణలో గృహసారథులు, కన్వీనర్లు
- జగనన్నకే మద్దతుగా ఉంటామని చెప్పిన ప్రజలు



75త్యాళ్ళూరు ఇంటింటికి వెళ్ల జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్న, నిర్వహిస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

సత్తెనపల్లి: 'జగనన్నే మా భవిష్యత్తు ..మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం సత్తెనపల్లి నియోజకవర్గంలో శనివారం అట్టహాసంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, గృహసారథులు సచివాలయ కన్వీనర్లు ఆయా ప్రాంతాల్లోని ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లుగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందించిన పాలన, చేపట్టిన సంక్షేమాన్ని వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను 96 శాతం ఇప్పటికే అమలు చేశారని, ఎన్నికలకు మరో ఏడాది సమయం ఉన్నప్పటికీ ప్రజల ముందుకు వెళ్లాలని సీఎం జగన్ ఆదేశించారన్నారు. ప్రజామద్దత్తు నమోదు చేసుకొని ఆరా అభీష్టం మేరకు ఇంటి తలుపులు, గోడలకు మా నమ్మకం నువ్వే జగన్ స్టికర్లను అంటించారు.

సత్తెనపల్లి పట్టణంలో.....

'జగనన్నే మా భవిష్యత్ .. మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం సత్తెనపల్లి పట్టణంలోని 3, 12, 19, 21, 22, 23, 24, 25, వార్డుల్లో ఆయా అవార్డు కౌన్సిలర్లు రమావత్ కోటేశ్వరరావు నాయక్, లోక కళ్యాణి, అవ్వారు శ్రీను, కాకుమాను రవి, శెట్టి ఆనంద్, ఆకుల రమేష్, అచ్యుత శివప్రసాద్, చల్లంచర్ల లక్ష్మీ తులసి, 29వ వార్డులో కో ఆప్షన్ మెంబర్ షేక్ మౌలాలి నేతృత్వంలో శనివారం జరిగింది. ఆయా వార్డుల పరిధిలోని గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు పలు కుటుంబాలను కలిశారు. నాటి టీడీపీ పాలనకు ... నేటి జగనన్న పాలనకు మధ్య తేడాను వివరించారు. మేలు జరిగిందని భావిస్తే వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. 2014 ఎన్నికల సమయంలో చంద్రబాబు 600కు పైగా హామీలు ఇచ్చి ముఖ్యమంత్రి అయ్యాక ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. డ్వాక్రా, రైతు రుణమాఫీ చేస్తానని, నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి మోసం చేశాడన్నారు. ఎస్సీలను చాలా చులకనగా చంద్రబాబు చూశారన్నారు. 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి కాగానే వైయస్ జగన్ మోహన్ రెడ్డి నెరవేరుస్తున్నారు. ఆ స్ఫూర్తితోనే జగనన్నే మా భవిష్యత్ .. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి సచివాలయ కన్వీనర్లు, గృహసారథులమైన మేము ధైర్యంగా వెళ్లి కలవగలుగుతున్నామన్నారు. ఆయా కార్యక్రమాలలో వైఎస్ ఆర్ సీపీ పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గీత హాసంతి, జెసీఎస్ ఇన్‌చార్జ్ కొణతం స్వాతి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ నాగుర్‌మీరాన్, కౌన్సిలర్ కూకుట్ల లక్ష్మీ, వైఎస్ఆర్ సీపీ పట్టణ అధికార ప్రతినిధి ఎస్ఎం యూనస్, నాయకులు లోకా మాధవ, యాసారపు బాబు, జూపల్లి పాల్, తాళ్లూరి మోహన్ బాబు, గంగారపు నవీన్, కొత్త రామకృష్ణ, తిరుమల, గాత్రం కోటేశ్వర రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తది తరులు ఉన్నారు.

వైఎస్సార్ సీపీతోనే అన్ని వర్గాలకు న్యాయం

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

పెదకూరపాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పథకాల వల్లే తమ భవిష్యత్తు బాగుంటుందని నమ్ముతున్నట్లు ప్రజలు చెబుతున్నారని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. మండలంలోని 75 త్యాళ్ళూరు గ్రామంలో క్రోసూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో కలిసి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటి చంద్రబాబు పాలనలో జరిగిన అవినీతిని, జగనన్న పాలనలో అందిన సంక్షేమ పథకాలను వివరించారు. జగనన్న పాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. జగనన్న పాలనపై నమ్మకముందని మహిళలు, వృద్ధులు, యువకులు సంతోషం వ్యక్తం చేశారు. కుల, మత పార్టీలకు అతీతంగా మాకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆనందంతో తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ నాలుగేళ్లగా కులం, మతం పార్టీలు చూడకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. జగన్‌ను జనం గుండెలో పెట్టుకున్నారన్నారు. ఎక్కడికి వెళ్లినా మా నమ్మకం నువ్వే జగన్ అన్న మాటే వినిపిస్తోందన్నారు. దేశ చరిత్రలో ఏ పార్టీ చేయని విధంగా చేసిన మంచిన ప్రజలకు వారి ఇంటికే వెళ్లి ధైర్యంగా చెబుతున్న మంటే జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మంచి అన్నారు.నమ్మితే ఆశీర్వాదించండి అన్ని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు.

సత్తెనపల్లి మండలంలో....

'జగనన్నే మా భవిష్యత్తు ... మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం శనివారం మండలంలోని అన్ని గ్రామాల్లో గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు కొనసా గించారు. వైఎస్ఆర్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తమరావు, వ్యవసాయ సలహా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, జెసి ఎస్ ఇన్‌చార్జ్ చిలుక జయపాల్ నేతృత్వంలో ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. గత చంద్ర బాబు పాలనకు .. ప్రస్తుత వైఎస్ఆర్ సీపీ పాలనకు వ్యత్యాసాన్ని వివరించారు. మళ్లీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, ఎలాంటి వివక్షత ఉండదన్నారు. ఈ సందర్భంగా ప్రజా మద్దతును నమోదు చేసుకొని, మా నమ్మకం నువ్వే జగన్ పోస్టర్లను పంపిణీ చేశారు. వారి అనుమతి మేరకు ఆయా గృహాలకు ×మా నమ్మకం నువ్వే జగన్॰ పోస్టర్లను అంటించారు. ఆయా కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

తాళ్లచెరువులో 'జగనన్నే మా భవిష్యత్'

అచ్చంపేట : మండలంలోని తాళ్లచెరువులో శనివారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ కిక్కురు అన్నమ్మ వారి కుమారుడు అల్లారెడ్డి, గ్రామ పార్టీ కన్వీనర్ తుమ్మా శౌరెడ్డిలు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఇంటి తలుపులకు సంక్షేమ స్టిక్కర్లు అంటించారు. కరోనా కష్టకాలంలోను ఎన్నో ఆర్థిక పరిస్థితులు ఎదురైనా, నిరుపేదలు ఇబ్బందులు పడకూడదని, యధావిధిగా సంక్షేమ పథకాలను అమలు చేసే ముఖ్యమంత్రి మళ్లీ, మళ్లీ కావాలన్నారు. కార్యక్రమంలో తుమ్మా ప్రతాప్‌రెడ్డి, రాయపరెడ్డి, ఏరువ బాబలస్వామిరెడ్డి, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

'కొనసాగుతున్న జగనన్నే మా భవిషత్తు'

క్రోసూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో జగనన్నే మా భవిషత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడుతున్నారు. శనివారం షాలెం నగర్‌లో కొనసాగుతున్న సందర్భంగా అక్కడి ప్రజలతో సీఎం జగన్ అందజేసిన సంక్షేమ ఫలాలు వివరించారు. ప్రతి గృహానికి అందిన సంక్షేమ పథకం గురించి వివరించగా లబ్ధిదారులు సంతోషం వ్యక్తపరిచారు. తామంతా జగన్ వెంటే ఉంటామని, జగన్ లేకుంటే ఈపథకాలు ఎవరూ ఇవ్వరని, కాబట్టి జగనన్న మా భవిషత్తుగా మేము ఏనాడో నిర్ణయించుకున్నామని తెలిపారు. ఇళ్లకు స్టిక్కర్లు అంటించారు. సీఎం జగన్‌తో మాట్లాడేందుకు ఫోను నంబర్ అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ దుగ్గిఏడుకొండలు, వలంటీర్ అనూష, ఏఎంసీ వైస్ చైర్మన్ గార్లపాటిదాసు, వైఎస్సార్ సీపీ నాయకులు రోశయ్య, దాసయ్య, చిల్కారవి, తదితర పార్టీనాయకులు పాల్గొన్నారు.

'జగనన్నే మా భవిష్యత్తు'కు విశేషస్పందన

నకరికల్లు: మండలంలోని గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి విశేషస్పందన లభిస్తోందని మండల జేసీఎస్ కన్వీనర్ మేడం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం జగనన్నే మా భవిష్యత్తు, జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమం నిర్వహించారు. నర్సింగపాడు గ్రామంలో పాల్గొన్న మేడం ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆదేశాల మేరకు మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి సారధ్యంలో అన్నిగ్రామాల్లోను కార్యక్రమం ముమ్మరంగా సాగుతుందన్నారు. కండ్లకుంటలో మాజీ సొసైటీ అధ్యక్షుడు కంఠమనేని కోటయ్య, ఎంపీటీసీ సభ్యురాలు బక్కా మేరీ, చట్టి అప్పయ్య, జంపని నాగేశ్వరరావు, గాలి చంద్రయ్య, బక్కా విజయరాజు, షకీల, అట్లూరి పోలేష్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రవరంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

రుద్రవరం(ముప్పాళ్ళ): మండలంలోని రుద్రవరం గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం శనివారం జరిగింది. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఎమ్‌జెఎమ్‌రామలింగారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ రెండెద్దులవెంకటేశ్వరరెడ్డి లు, గృహసారథులు, సచివాలయ కన్వీనరుతో కలిసి ఇంటికి వెళ్లి వారి అభిప్రాయాలను సేకరించారు. గోడకు మా నమ్మకం నువ్వేజగన్ స్టిక్కర్ ను అంటించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాప్రోలువెంకటకృష్ణారెడ్డి, సచివాలయకన్వీనర్ అగస్త్య, పున్నారెడ్డి, లక్ష్మీ, శివకోటిరెడ్డి, గున్నంకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గణపవరంలో జగనన్న మా భవిషత్ కార్యక్రమం

రాజుపాలెం: మండలంలోని అన్ని గ్రామాల్లో జగనన్నే మా భవిషత్ అనే కార్యక్రమం రెండవ రోజు గ్రామ సచివాలయ కన్వీనర్‌లు, గృహ సారథులు, వలంటీర్లు , ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు శనివారం విజయవంతంగా నిర్వహించారు. మండలంలోని గణపవరంలో ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరిచంద్రమౌళి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి కార్యక్రమంలో పాల్గొని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్లి జగనన్న ఇస్తున్న సంక్షేమాలు అందుతున్నాయా, మీకు ఇబ్బందులు ఉంటే మా దృష్టికి తేవాలని భరోసా ఇస్తున్నారు. ప్రతీ ఇంటిలో సుమారు 10 నిమిషాల పాటు వారి కుటుంబ సభ్యుల వివరాలు, వారి యోగక్షేమాలు తెలుసుకుని వివరాలు సేకరిస్తున్నారు. బలిజేపల్లిలో గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ పులిబండ్ల అశోక్ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

జగనన్నకు సంక్షేమ, అభివృద్ధే లక్ష్యం

అచ్చంపేట: నిరుపేదలకు అండగా ఉండే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని జెడ్పీటీసీ తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి అన్నారు. జగనన్నే మా భవిష్యత్ – మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా చెరుకుంపాలెంలో భాగంగా శనివారం రాత్రి ఆయన ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామస్తుల యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ చింతగుంట్ల అనూరాధ, హనుమంతరెడ్డి దంపతులు, గౌటిక శ్రీనివాసరెడ్డి, సుంకర శ్రీనివాసరావు, నాగరాజు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

అమరావతిలో...

అమరావతి: మండల పరిధిలోని మల్లాది గ్రామంలో శనివారం మాజీ ఎంపీపీ వెంపాజ్వాలా లక్ష్మీనరసింహారావు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు కార్యకర్తలు, నాయకులుతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ప్రభుత్వ పనితీరుపై ఐదు ప్రశ్నలకు ఇంటింటా గ్రామస్తుల నుంచి సమాధానాలను రాబట్టి నమోదు చేశారు. వారి అనుమతితో వారిగోడకు జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్‌ను అంటించి : 8296082960 నెంబరు మిస్‌డ్కాల్ ఇవ్వమని కోరారు నాలుగేళ్ళ తన పాలనపై నమ్మకంతో మీకు మేలు జరిగితేనే నాకు ఓటు వెయ్యమన్న ముఖ్యమంత్రి చరిత్రలో జగన్‌మోహన్ రెడ్డి ఒక్కడేనన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు వాసు, భవిరిశెట్టి సాంబశివరావుతోపాటుగా గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



3వ వార్డులో మానమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అందిస్తున్న వైస్‌చైర్మన్ కోటేశ్వరరావునాయక్



జగనన్నే మా భవిషత్తు కార్యక్రమంలో పాల్గొన్న సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులు



మానమ్మకం నువ్వే జగన్ పోస్టర్ చూపుతున్న వైర్‌పర్సన్ చల్లంచర్ల లక్ష్మీతులసీ

జలాల్‌పురంలో గడప గడపకు మన ప్రభుత్వం

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



ఇంటింటికి వెళ్ల సంక్షేమ కరపత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

పెదకూరపాడు: మండలంలోని జలాల్‌పురంలో శనివారం రాత్రి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరరావు ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధిని వివరించారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా అన్ని అడిగి తెలుసుకున్నారు. వలంటీర్ల సేవలు అందుతూన్నాయా..? అంటూ స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ లబ్ధి ,సంక్షేమ పథకాలు వివరిస్తూ కరపత్రాలను అందించారు. జలాల్‌పురంలో అభివృద్ధి శాశ్వత వనరుల కల్పన, నిధుల వినియోగం వివరాలను ప్రజలకు తెలియజేశారు. జలాల్‌పురం- ఉటూకూరులో నాలుగేళ్లలో సంక్షేమ, అభివృద్ధి రూ.15.2 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. గత ప్రభుత్వం మాటలతో కాల వెళ్లబుచ్చితే... సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇంటికి పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నారన్నారు. సీఎం జగన్ పాలనలో ప్రతి ఇంట్లో సంక్షేమ వెలుగులు కనిపిస్తున్నాయన్నారు. ఏ ఇంటికి వెళ్లినా మంచినీరు అందించేందుకు జలజీవన్ మిషన్ రూ.46 లక్షలతో పనులు చేపటాలన్నారు. నాడు – నేడు పనులు తో గ్రామంలో పాఠశాలలు బాగుచేశారన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆర్తిమళ్ల నాగేశ్వరరావు, ఎంపీటీసీ ఆర్తిమళ్ల ఆంజిమ్మ, మాజి ఎంపీపీ యామర్తి శేషారత్నం, సొసైటీ డైరెక్టర్ యమార్తి మస్తాన్, క్రోసూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, మండల పార్టీ కన్వీనర్ షేక్ మస్తాన్ షరీఫ్‌లు పాల్గొన్నారు.

వందే భారత్ రైలుకు ఘన స్వాగతం



పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో వందే భారత్ రైలుకు స్వాగతం పలుకుతున్న ప్రజలు

సత్తెనపల్లి: సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే వందే భారత్ రైలుకు సత్తెనపల్లి రైల్వే స్టేషన్‌లో విద్యార్థులు, పలు రాజకీయ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు శనివారం ఘన స్వాగతం పలికారు. శ్రీ సరస్వతి శిశు మందిరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు, బీజేపీ నాయకులు పక్కాల సూరిబాబు, ఎం.శ్రీనివాసరావు. వెంకటేశ్వరరావు, ఎద్దులదొడ్డి రమేష్. తదితరులు పూజ కార్యక్రమం నిర్వహించారు. సత్తెనపల్లి సీనియర్ న్యాయవాది, వైఎస్ఆర్ సీపీ నాయకుడు మర్రి వెంకట సుబ్బారెడ్డి వైఎస్ ఆర్ సీపీ జెండాను ఊపి స్వాగతం పలికారు. ఈ రైలును చూసేందుకు వచ్చిన వారు సెల్ఫీలు దిగేందుకు పోటీ పడడం విశేషం. మిఠాయిలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, రైల్వే అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రీసర్వే పూర్తయిన భూములకు హద్దురాళ్లు



పొలాలకు హద్దురాళ్లు వేయిస్తున్న తహసీల్దార్ సురేష్

నకరికల్లు : రీసర్వే పూర్తయిన భూములకు భూయజమానులైన రైతుల సమక్షంలో హద్దురాళ్లు వేస్తున్నట్లు తహసీల్దార్ ఎస్.సురేష్ తెలిపారు. మండలంలోని త్రిపురాపురం గ్రామంలో జగనన్న శాశ్వత భూహక్కు–భూరక్ష పథకంలో భాగంగా రీసర్వే పూర్తవడంతో హద్దులు వేసే పనులను శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే పూర్తయిన భూముల యజమానులు సర్వే సిబ్బందికి అందుబాటులో ఉండాలన్నారు. హద్దురాళ్లు వేయడంతో సర్వేప్రక్రియ ముగుస్తుందని అన్నారు. మండలంలో రీసర్వే వేగవంతంగా సాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో మార్కు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత డ్రైవింగ్ శిక్షణ

పెదకూరపాడు: సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గంలోని నిరుపేద విద్యార్థులకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ ఇవ్వనున్నట్లు స్థానిక జనచైతన్య సమితి నిర్వాహకులు బెన్ని, అనిల్ శనివారం విలేకర్ల సమావేశంలో తెలిపారు. సత్తెనపల్లి శ్రీ భవాని డ్రైవింగ్ స్కూల్‌లో 20 రోజులు డ్రైవింగ్, 10 రోజులు థిరీలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం ఎల్ ఎల్‌ఆర్ లైసెన్స్ సర్టిఫికెట్‌ను అందిస్తామన్నారు. ఆసక్తి కలిగిన 19 సంవత్సరాలను నుంచి 35 సంవత్సరాలు లోపు వారు ఈ నెల 12వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, మార్క్‌లిస్ట్, నాలుగు పాస్‌ఫోటోలతో సత్తెనపల్లిలో ఉన్న ప్రగతి నగర్ పార్క్ రోడ్డులోని సాయి గ్రాయతి ధ్యాన మందిరంలో జరిగే ఇంటార్వ్యూలో పాల్గోన్నాలన్నారు. వివరాలకు :9440450422, 8886777767 నంబర్లును సంప్రదించాలన్నారు.

ఆశ్రమ ఆస్తులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నవారిపై ఫిర్యాదు



పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న చింతాడ లలితాంబ మాతాజీ

సత్తెనపల్లి: ఆశ్రమ ఆస్తులను అక్రమంగా తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకున్న వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆశ్రమ వంశపారం పర్యా ధర్మకర్త చింతాడ లలితాంబ మాతాజీ పట్టణ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేసింది. ఆశ్రమానికి రిజిస్టర్ కాబడిన భూమిలో కొంత భాగం ప్రకాశంజిల్లా అమ్మనబ్రోలు రిజిస్టర్ కార్యాలయంలో కట్టమూరి విజయ వెంకట లక్ష్మి నరసింహారావు, పెద్దిరెడ్డి గోవిందరెడ్డి, పెద్దిరెడ్డి మంగమ్మ, పెద్దిరెడ్డి దీపిక, కల్లి అంజిరెడ్డి లు కలిసి కుట్రపూరితంగా అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పేర్కొన్నారు. ఆశ్రమంలోనికి అక్రమంగా ప్రవేశించేందుకు జిల్లా అధికారులకు సైతం తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. ఆశ్రమ నిర్వాహకులపై దౌర్జన్యం చేస్తూ ఆశ్రమాన్ని ఖాళీ చేయాలని, లేనిపక్షంలో చంపుతామని బెదిరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో కూడా ఆశ్రమ ఆస్తులను కొంత మేర ధ్వంసం చేశారని, ఆక్రమణ దారుల నుంచి తమకు రక్షణ కల్పించి ఆక్రమణ దారులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

పారదర్శకంగా ఇసుక రవాణా

- ఏఎంసీ మాజీ చైసాయిరెడ్డి



మాట్లాడుతున్న ఎంఎంసీ మాజీ చైర్మన్ సాయిరెడ్డి, కోగంటి వారిపాలెం, అంబడిపూడి గ్రామాల సర్పంచ్‌లు

అచ్చంపేట: మండలంలోని కోగంటివారిపాలెం ఇసుక రీచ్ నుంచి పారదర్శికంగా ఇసుక రవాణా అవుతుందని, కొంతమంది పనికట్టుకుని స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకరరావుపైన, ప్రభుత్వంపైన బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారని మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ సీహెచ్‌ఎస్సార్కే సాయిరెడ్డి తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో శనివారం ఆయన గ్రామ సర్పంచ్ బోనం నాగిరెడ్డి, అంబడిపూడి సర్పంచ్ జనవరిబాబుతో కలిపి విలేకరులతో మాట్లాడారు. కోగంటి వారిపాలెం గ్రామానికి చెందిన చింతలపాటి పురుషోత్తమ ప్రసాద్ అనే వ్యక్తి తనకు అక్కడ భూములు లేకపోయిన అగ్రహారం భూములున్నట్లు చిత్రీకరించి, ఇసుక రవాణాకు తరచూ అంతరాయం కలిగిస్తున్నాడని చెప్పారు. ఎవరో మెప్పుకోసం లేనిపోని తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడన్నారు. రెండు ఆధార్‌కార్డులో ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నాడన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు పోస్టింగ్‌లు పెడుతున్నాడని, కుల సంఘాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలతో ఇసుక రవాణా జరుగుతుందే తప్ప ఎలాంటి అవకతవకలు జరగడం లేదని స్పష్టం చేశారు. దీనిపై అచ్చంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

పాడపాడులో వైద్య శిబిరం

పెదకూరపాడు: మండలంలోని పాడపాడు గ్రామంలో ఆర్‌సీయం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం శనివారం నిర్వహించారు. ఈ శిబిరంలో మెడికల్ విభాగం, శస్త్ర, ప్రసూతి, చిన్నపిల్లల, చర్మ వ్యాధులపై ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పేద ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిపురం విచారణ గురువులు పెదకూరపాడు విచారణ గురువులు పుట్టి సుందరరాజు, ఫాదర్ ఏరువ బాల , భారతమిత్ర ఎడిటర్ ఫాదర్ చాట్ల కస్పార్, పాటిబండ్ల విచారణ గురువులు ఫాదర్ చిన్నాబత్తిన హృదయ కుమార్, చిలువూరి విచారణ గురువులు ఫాదర్ చాట్ల మరియదాసు, సిరిపురం సహాయక గురువులు ఫాదర్ పుల్లా కిరణ్, పాటిబండ్ల విచారణ గురువులు నందిగామ సురేష్, వైద్యులు డాక్టర్ జ్ఞానేశ్వరరెడ్డి, సుహాషిణి,డాక్టర్ దివ్యవరంపాల్, డాక్టర్ జ్యోతి సుచిత్ర, డాక్టర్ సౌమ్య, డాక్టర్ రవిప్రకాష్, డాక్టర్ రామచంద్రరెడ్డి, డాక్టర్ మేరి సుజాతలు పాల్గోన్నారు.